APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



మూడ్రోజులు ఈదురుగాలులతో వర్షాలు

2లో



భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 10-04-2025 | సంపుటి : 15 | సంచిక : 253 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## సవాళ్లకు సన్నద్ధం

- సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి
- పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీమ్
- డీజీపీ జితేందర్ వెల్లడి

2లో



## మాజీ గవర్నర్ తమిళిసైకి పితృ వియోగం

- సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి

2లో



## కోలుకుంటున్న మార్క్ శంకర్

- మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు

2లో



## మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

- జల్‌పల్లి నివాసం ఎదుట మనోజ్ బైఠాయింపు

2లో

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

- సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు
- సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ



**హైదరాబాద్- నీలగిరివార్త :**
పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ–ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం

మిగతా 2వ పేజీలో...

# ఫిర్ ఏక్ బార్! కెసిఆర్ సర్ కార్!

- తెలంగాణ రాజకీయాలు అత్యంత వేగంగా మారి పోతున్న నేపథ్యం
- బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతోందంటున్న రాజకీయ విశ్లేషకులు
- రేవంత్ రెడ్డికి ఇంటా బయటా పెరిగి పోతున్న సమస్యలు
- అధిష్టానం సీఎం రెక్కలు కత్తిరించి చేతులు కట్టేసిన పరిస్థితి
- నిన్నటిదాకా సోషల్ మీడియా సర్కిల్స్‌కు వార్తలు పరిమితం
- ఇప్పుడు సామాన్యుడి సంభాషణల్లోకి వచ్చేసిన నేపథ్యం
- మార్నింగ్ వాక్‌లో టీదుకాణాలు, టిఫిన్ బండ్లు,కాఫీ షాపుల్లో చర్చ
- చివరకు బస్సుల్లో, మార్కెట్ ప్లేసుల్లో, గుళ్ళూ గోపురాల్లో ఇదే టాపిక్
- అష్ట,షష్టగ్రహ కూటమి ఎఫెక్ట్ ఏమో? కానీ కాంగ్రెస్ పార్టీకి గడ్డు కాలం?



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రభుత్వ వ్యతిరేకత పరుగులు తీస్తోంది, ప్రభుత్వ ప్రతిష్ట అంతే వేగంగా దిగజారుతోంది. సర్కార్ గ్రాఫ్ పడిపోతోంది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటా బయట సమస్యలు ఎదుర్కొంటున్నారు, కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి రెక్కలు కత్తిరించింది చేతులు కట్టేసింది.కాళ్ళకు సంకెళ్ళు, నోటికి తాళం వేసింది. సెక్రటేరియట్ గాంధీ భవన్ కు మారింది, గాంధీ భవన్ నుంచి రాష్ట్ర కాంగ్రెస్ ఇన్ చార్జి నటరాజన్ సమాంతర సర్కార్ నడుపుతున్న పరిస్థితి. మీటనొక్కితే చాలు ఇలాంటి వార్తలు తెర మీద వాలిపోతున్నాయి నిజమే కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇరకాటంలో పెట్టే ఇలాంటి వ్యాఖ్యలు, వ్యాఖ్యానాలకు ఆధారాలేమిటీ అంటే సమాధానం చెప్పడం సాధ్యం కాదు. అయితే రోజులు గడిచే కొద్దీ వార్తల వేడి పెరుగుతోంది. కొద్ది రోజుల క్రితం వరకు పొలిటికల్, సోషల్ మీడియా సర్కిల్స్ కు పరిమితమయిన విశేష వార్తలు, ఇప్పుడు సామాన్యుడి సంభాషణలోకి వచ్చేసాయి. మార్నింగ్ వాక్ లో టీ దుకాణాలు, టిఫిన్ బండ్లు, కాఫీ షాపుల్లో, బస్సుల్లో, బస్ స్టాపుల్లో, మార్కెట్ ప్లేసుల్లో, చివరకు గుళ్ళూ గోపురాలో కూడా ఇప్పుడు ఇవే ముచ్చట్లు వినిపిస్తున్నాయి. అదేమంటే, రాజ్యాంగం, ఆర్టికల్ 19, వాక్ స్వాతంత్రం అన్నీ వచ్చేస్తాయి. సో ఇలాంటి ఈ వార్తల్లో నిజం ఎంత వుందో చెప్పడం కుదరదు. కానీ, కొంతైతే నిజం ఉందని మాత్రం ఘంటాపథంగా చెప్పవచ్చని అంటున్నారు. అవును అసలు నిప్పు లేనిదే పొగ పొగ రాదు కదా అనుకోవచ్చును. అయితే, ఇదుగో తోక అంటే, అదిగో పులి

మిగతా 2వ పేజీలో...

# మోడీ ఈ దేశాన్ని అమ్మేస్తారు

- ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి
- ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట
- బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ–(ఎఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్

మిగతా 2వ పేజీలో...





## మోడీతో దేశానికి తీవ్ర నష్టం

- ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్

ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నా రని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు.

2లో

# ఆస్తుల వి'భజన' !

- ఉమ్మడి ఏపీ విభజన చట్టంపై కేంద్రం కసరత్తు
- షెడ్యూల్ 9, 10 లపై ప్రత్యేక దృష్టి
- సంస్థలు, ఆస్తుల విభజనతో పాటు ఉమ్మడి ప్రాజెక్టుల పూర్తికి ప్రయత్నాలు



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**
2014లో ఉమ్మడి ఏపీ విడిపోయి రెండు రాష్ట్రాలుగా విడిపోయిన విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత కేంద్రంలో ప్రభుత్వం మారడంతో విభజన చట్టంలోని చాలా సమస్యలు అపరిష్కృతంగానే ఉండి పోయాయి. అప్పటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా కేంద్రానికి పలు రూపాల్లో విన్నపాలు చేస్తూనే ఉన్నాయి. అయితే ఎట్టకేలకు తాజాగా కేంద్ర హోం శాఖ ఈ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా విభజన చట్టం–2014 లోని షెడ్యూల్ 9, 10 లలోని సంస్థలు, ఆస్తుల విభజనపై కేంద్రం దృష్టి పెట్టింది. అదేసమయంలో ఉమ్మడి ప్రాజెక్టుల పూర్తికి కూడా ప్రయత్నాలు ప్రారంభించింది. దీంతో వడి వడిగానే ఈ సమస్యలు కొంతవరకైనా పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. గత రెండు మాసాల్లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సైతం ఆయా రాష్ట్రాల ప్రయోజనాలు పరిరక్షిస్తూనే విభజన చట్టంలోని అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ఆయా సమస్యల పరిష్కారంపై దృష్టి పెడుతూ తాజాగా కేంద్ర హోం శాఖ నోట్ విడుదల చేసింది. షెడ్యూల్ 9లోని కార్పొరేషన్లు, కంపెనీల పంపకం అత్యంత కీలకంగా మారింది. అదేవిధంగా షెడ్యూల్ 10లోని సంస్థల విభజన(ఆర్టీసీ సహా ఇతర సంస్థలు)ను వేగంగా చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిసింది. అలాగే..

మిగతా 2వ పేజీలో...

# కెసిఆర్‌ది సాగుభాష .. రేవంత్‌ది చావు భాష

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు
- ఒక్క హామీ లమలు చేయలేక చతికిల పడ్డారు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**సంగారెడ్డి- నీలగిరివార్త :**
కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో,నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసి స్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు

మిగతా 2వ పేజీలో...

# ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టండి

- పన్నుల వసూళ్లు పెరిగేలా చూడండి
- ఎఐ సాయంతో ఎగవేతదారులను గుర్తించండి
- అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి- నీలగిరివార్త :**
రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ పక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా పక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి

మిగతా 2వ పేజీలో...

# తగ్గనున్న ఇంటి కిస్తీలు!

- గృహవినియోగదారులకు శుభవార్త
- మరింత తగ్గనున్న ఈఎంఐ భారం
- ఆర్‌బిఐ నిర్ణయంపై రియల్టర్ల ఆనందం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రెపోరేటు తగ్గడంతో గృహరుణ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోమారు శుభవార్త చెప్పింది. దీంతో వడ్డీలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. స్తబ్దుగా ఉన్న రియల్ రంగానికి ఇది బూమ్ ఇస్తుందని రియల్ ఎస్టే వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు– తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తంచేశాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తంచేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకులు ఎంత వేగం అమలుచేసి.. వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయడంపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు–పై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటుంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి. ఒకవేళ ఫిబ్రవరి నెల ప్రయోజనాన్ని ఇప్పటికీ బ్యాంకులు తగ్గించకపోతే మే నెల నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ

మిగతా 2వ పేజీలో...

## కోలుకుంటున్న మార్క్ శంకర్

**కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు**



**అమరావతి- నీలగిరివార్త :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లారు.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫోటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫోటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా సంబంధించిన ఫోటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం.

## మూడ్రోజులు ఈదురుగాలులతో వర్షాలు

**వాతావరణ విభాగం ప్రకటన**



**హైదరాబాద్- నీలగిరివార్త :** భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు- సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచన ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు- ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది. ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10 తేదీల్లో అసోం, మేఘాలయలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వడ సూచనలు ఉన్నాయి.

## మాజీ గవర్నర్ తమిళిసైకి పితృ వియోగం

**సంతాపం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తండ్రి, తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళిసైకి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## ఫిర్ ఏక్ బార్! కెసిఆర్ సర్ కార్!

మొదటిపేజీ తరువాయి..

అంటూ కథలు అల్లే నేర్పరులు కాంగ్రెస్ ప్రభుత్వం కథ ముగిసిందా? కథ ముగిసినట్లేనా?అంటూ కథలు వండేస్తున్నారు, వడ్డిస్తున్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మౌనం వదిలి బయటకు వస్తున్న నేపథ్యంలో ఈ నెల ( ఏప్రిల్) 27 న వరంగల్ లో జరప తలపెట్టిన, బీఆర్ఎస్ (టీఆర్ఎస్) సిల్వర్ జూబ్లీ వేడుకల వేదిక నుంచి గులాబీ బాస్ పోరాట శంఖం పూరిస్తారనీ,ఇక అక్కడి నుంచి రాజకీయం మారిపోతుందనే వ్యూహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అలాగే ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ మనుగడ కూడా కష్టమే అని కొందరు పండితులు జోస్యం చెపుతున్నారు. అయితే నిజంగానే పరిస్థితి అంత విషమంగా ఉందా? అంతే ముప్పు పొంచి ఉన్నట్లు కనిపించినా,కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికిప్పుడు వచ్చిన ముప్పు లేదు. మహా ఐతే పడిపోతున్న గ్రాఫ్ నిలబెట్టుకునే కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మారిస్తే మార్చొచ్చు నిజానికి అ స్కోప్ కూడా పెద్దగా లేదనే అంటున్నారు. ముఖ్యంగా, కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పుడు రిస్క్ తీసుకునే పరిస్థితి లేదు. హస్తం పార్టీ చేతిలో ఉన్నదే మూడు రాష్ట్రాలు, అందులో ఒకటి పోతే మిగిలేది, రెండు. నిజానికి ఆ రెండు రాష్టాల్లోనూ పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదు. అక్కడా, ఇక్కడని కాదు,దేశంలో ఎక్కడా హస్త రేఖలు సంక్రమంగా లేవు. అష్ట,షష్ట గ్రహ కూటమి ఎఫెక్ట్ ప్రభావమో? ఏమో కానీ కాంగ్రెస్ పార్టీ గడ్డు కాలాన్ని ఎదుర్కుంటోంది. సో రేవంత్ రెడ్డిని తొలిగించే సాహసం కాంగ్రెస్ అధిష్టానం చేయక పోవచ్చునని అంటున్నారు. మరో వంక బీజేపీ కూడా ఇప్పటి కిప్పుడు ఎన్నికలు కోరుకోవడం లేదు. బీఆర్ఎస్ పడి లేచిన కెరటంలా మళ్ళీ మరో మారు అధికారంలోకి వస్తుందనే విశ్వాసం మాత్రం కారు పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

## మోడీ ఈ దేశాన్ని అమ్మేస్తారు

మొదటిపేజీ తరువాయి..

జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు. భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు. ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు-లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది. ఆరోజు మణిపూర్ అంశంపై మేము తరువాతరోజు మాట్లాడతామని అమిత్‌షాకు చెప్పాము. దీంతో ఈ విషయంపై మమ్మల్ని చర్చకే అనుమతించలేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు ఇలాంటివి చేస్తున్నారు అని ఖర్గే విమర్శించారు. ఈ ప్రభుత్వానికి యు-వతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# మోడీతో దేశానికి తీవ్ర నష్టం

- ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్



**అహ్మదాబాద్- నీలగిరివార్త :** ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమ-యమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు.రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

# మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

- జల్‌పల్లి నివాసం ఎదుట మనోజ్ బైఠాయింపు
- ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మోహరింపు
- ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్



**హైదరాబాద్- నీలగిరివార్త :** నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట భైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ-పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీ-గా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా అని మనోజ్ వ్యాఖ్యానించారు.కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు- గుర్తించారు. రికవరీకి వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్‌కు పంపించారని మనోజ్ మీడియాతో చెప్పారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు.

# కెసిఆర్‌ది సాగుభాష .. రేవంత్‌ది చావు భాష

మొదటిపేజీ తరువాయి..

భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు- పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు- సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ చెట్లు- పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టిండు. రు-ణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు అని హరీశ్‌రావు విమర్శించారు.

# తగ్గనున్న ఇంటి కిస్తీలు!

మొదటిపేజీ తరువాయి..

తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఆర్‌బిఐ వరుసగా రెండోసారి కూడా రెపో రేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఇలా వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాది ఇది రెండోసారి. ఫిబ్రవరి 7న కూడా 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అంతేకాదు భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఈఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగదారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఈఎంఐ తగ్గనుంది. ముఖ్యంగా 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి ఆ మేర బ్యాంకులు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెండు దఫాల్లో ఇప్పటివరకు 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఆ మేర ఈఎంఐ తగ్గుతుంది.

ఆ మేర ఈఎంఐ తగ్గుతుంది. తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఆర్‌బిఐ వరుసగా రెండోసారి కూడా రెపో రేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఇలా వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాది ఇది రెండోసారి. ఫిబ్రవరి 7న కూడా 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అంతేకాదు భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఈఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగదారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఈఎంఐ తగ్గనుంది. ముఖ్యంగా 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి ఆ మేర బ్యాంకులు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెండు దఫాల్లో ఇప్పటివరకు 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఆ మేర ఈఎంఐ తగ్గుతుంది.

## ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు- వసూలయ్యాయని అధికారులు తెలిపారు.

## భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

**మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషిం చిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొ న్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# సవాళ్లకు సన్నద్ధం

- సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి
- పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీమ్
- డీజీపీ జితేందర్ వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :** వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ-మ్‌ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీ షటిల్ బస్సులు అందుబాటులోకి తేవడం వంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా , ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రైవేట్ రంగాల మధ్య భద్రత విషయంలో అంతరాన్ని తగ్గించడమే ఈ సమావేశ ఉద్దేశం అన్నారు. పరిశ్రమల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు జితేందర్ తెలిపారు. 100 డయల్ సేవలు మెరుగు పడటంతోపాటు పోలీస్ పనితీరు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి పోలీస్ భద్రతపై ఆధారపడి ఉంది. శాంతి భద్రతలను కాపాడడంలో మా బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తున్నాం, అని డీజీపీ జితేందర్ తెలిపారు. ఈ సమావేశం వాణిజ్య, పరిశ్రమల రంగం నుంచి విశేష స్పందన పొందింది. భద్రత , నిఘాపై ప్రభుత్వ నిర్ణయాలు పరిశ్రమల విశ్వాసాన్ని పెంచుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది.

## పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ-ఆర్ ఊచించారు.

## ఆస్తుల వి'భజన'!

మొదటిపేజీ తరువాయి..

రెండు రాష్ట్రాల్లో చేపట్టిన వివిధ మౌలిక సదుపాయాలు, విద్యా సంస్థల ప్రాజెక్టుల పురోగతిని కూడా కేంద్రం పరిశీలిస్తోంది. అదేవిధంగా వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే నిధుల విషయంపైనా కేంద్రం క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తోంది.ఈ క్రమంలో ఏపీకి 350 కోట్లు, తెలంగాణకు 270 కోట్ల రూపాయలను ఇవ్వనుంది. దుగ్గరాజపట్నం వద్ద పోర్టు నిర్మాణానికి, కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కూడా త్వరలోనే మార్గం సుగమం కానుందని అధికార వర్గాలు చెబుతున్నారు. సో.. ఎలా చూ-సుకున్నా.. సుదీర్ఘ విరామంతర్వాత.. రెండు రాష్ట్రాల విభజన చట్టంలోని అపరిష్కృత సమస్యలు పరిష్కరించేందుకు కేంద్రం రెడీ అయింది.

## సీనియర్ ఐఏఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

**తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లోరిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ- ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం

10-4-2025





## మానవత్వం చాటుకున్న ఆర్నకొండ గ్రామస్తులు

నిరుపేద అర్చకుని భార్య అంత్య క్రియలకు ఆర్థిక సాయం



బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

నిరుపేద అర్చకుని భార్య మృతి చెందడంతో అంత్యక్రియలకు తమ వంతు సాయంచేసి, అంత్యక్రియల్లో పాల్గొని మానవత్వం చాటుకున్నారు చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామస్తులు. ఆర్నకొండలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పదేళ్లుగా నమిలికొండ మురళీకృష్ణ అర్చకుడిగా పని చేస్తున్నాడు. మంగళవారం అర్చకుడి భార్య ఆకస్మిక మృతి చెందగా, పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న అర్చకుడి కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. గంట సమయంలోనే సుమారు రూ.50వేల వరకు పోగు చేసి, దగ్గరుండి అంత్యక్రియలు పూర్తి చేశారు. అర్చక కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులకు అర్చక పురోహితుల సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రజిత శివ లను ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేసిన చెన్నయ్య



కూకట్ పల్లి ఏప్రిల్ 9 నీలగిరి వార్త

తెలంగాణ లోని అమీన్‌పూర్ లో కన్నతల్లి అయిన రజిత తన ముగ్గురు పిల్లలను చంపిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విషయం తెలిసినదే ఈ దారుణ ఘటన పై రజిత భర్త చెన్నయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. రజిత నమ్మించి తన గొంతు కోసిందన్నారు. తన పిల్లల్ని వదిలేసి ప్రియుడితో వెళ్లిపోయినా, తాను పిల్లల్ని బంగారం లాగా చూసుకునే వాడినని తెలిపారు. పిల్లల్ని చంపినందుకు కనీసం ఆమెకు పశ్చాత్తాపం లేదని అన్నారు. తన భార్య రజితను, దాని లవర్ శివను ఎన్‌కౌంటర్‌ను చేయాలని రాష్ట్ర పోలీస్ అధికారులకు విన్నపం చేసిన చేసిన చెన్నయ్య న్యాయ వ్యవస్థ పై తనకు నమ్మకం ఉందని రజితను తన లవర్ శివను కచ్చితంగా న్యాయస్థానం శిక్షించి తీరుతుందని ఆయన అన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 20, వార్డులలో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురగి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని వార్డులలో దశలవారీగా దోమల నివారణ చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. వార్డులలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు అందడంతో వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు దోమల నిర్వారణ చర్యలు చేపట్టామని తెలిపారు.

## వంట గ్యాస్ సిలిండర్లపై రూ.50లను అదనంగా పెంచడం పట్ల నిరసన




దేవరకొండ నీలగిరి వార్త

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్లపై రూ.50 లను అదనంగా పెంచడం వల్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గ్యాస్ సిలిండర్ల ధర పెంపుదలకు నిరసన గా బుధవారం దేవరకొండ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాడ్ వద్ద నిరసన ధర్నా చేయడం జరిగింది ఈ సందర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ చర్య 'మూలిగే నక్కపై తాటి పండు పడిన' చందంగా ఉందని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజ లకు మేలు చేయడానికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తుంటే కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతుందని ఆయన విమర్శించారు. కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు బడా పారిశ్రా మికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రజల మీద మాత్రం ఆర్థికభారం మోపుతుందని మోపుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పోలె వెంకటయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు నూనె రామస్వామి,వలమల్ల ఆంజనేయులు,పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు,పార్టీ,ప్రజా సంఘాల నాయకులు పల్లా రంగారెడ్డి ఎండి మైనోద్దీన్,తదితరులు ఉన్నారు.

## దుబ్బతండా వాసి ఇస్లావత్ రవికు డాక్టర్ రేట్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం స్వగ్రామం దుబ్బతండా నుండి పీహెచ్డీ వరకు మెరిసిన గిరిజన ఆణిముత్యం. పేద కుటుంబంలో పుట్టి ఉన్నత లక్ష్యాలతో పట్టుదలతో ఉన్నత చదువులను సాధించిన ఇస్లావత్ రవి వ్యవసాయ కుటుంబం నుండి పరిశోధన వైపు అడుగులు తండా నుండి మెరిసిన పేద గిరిజన ముద్దుబిడ్డ తన బిడ్డ ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం డాక్టరేట్ రావడంతో గ్రామంలో పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. దేవరకొండ మండలం దుబ్బ తండ గ్రామానికి చెందిన ఇస్లావత్ రవి తండ్రి ఇస్లావత్ సత్రామ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఎం ఉపేందర్ కుమార్ పర్యవేక్షణలో ఆండ్రాయిడ్ అప్లికేషన్లలో మాల్వేర్ గుర్తింపు కోసం ఒక హైబ్రిడ్ ట్యూనింగ్ ఫ్రేమ్‌వర్క్, అనే అంశం పైన పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది . ప్రస్తుతం ఆయన హైదరాబాద్లోని పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు.

## ప్రజల గుండెలో గులాబీ - భూక్యా జాన్సన్ నాయక్

నీలగిరి వార్త అదిలాబాద్ ప్రతినిధి :

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించేలా ఓరుగలు కేంద్రంగా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు లక్షలాది మంది ప్రజలతో జరిగే భారీ బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్. ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ భూక్యా జాన్సన్ నాయక్ క్యాంప్ కార్యాలయం వేదికగా బుధవారం సాయంత్రం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతు వాడవాడలా గులాబీ జెండా గద్దెలు మునుపటికంటే ఎక్కువగా నిర్మాణం జరుగుతున్నాయి అని అన్నారు. గ్రామాలు మొత్తం గులాబీ మాయం అవుతున్నాయి అని ప్రజల గుండెలో గులాబీ దళపతి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు మరింతగా బీఆర్ఎస్ పార్టీ పోరు సాగిస్తోందని అన్నారు. తెలంగాణ సమాజ యొక్క రాజకీయ అస్తిత్వ పార్టీ గులాబీ అని తెలంగాణ ప్రజల గుండెల్లో నెలవైన తెలంగాణ పార్టీ అని నాయక్ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో తెలంగాణ సమాజమంతా భాగస్వాములై తెలంగాణ సమాజం గర్వించేలా వేడుకలు జరుపుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మొదటి నుండి కాపాడుకుంటూ వస్తున్న బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ సమాజానికి రక్షణ అని, పాలనా పరిరక్షణను అందించగలదని, ఈ విషయం గత పద్నాలుగు నెలల కాంగ్రెస్



ప్రభుత్వ పాలన ద్వారా మరోసారి స్పష్టమైందని అన్నారు. అందుకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అతికొద్ది కాలంలోనే నెలకొన్న అసంతృప్తి, ఆవేదన, ఆగ్రహావేశాలు సాక్ష్యం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దశాబ్దాల పాటు



పోరాటాలు నడిపి ఎన్నో త్యాగాలతో తెలంగాణను సాధించిందని అనంతరం దశాబ్దం పాటు ఎంతో అప్రమత్తతో స్వ రాష్ట్రంలో ఆరోగ్యకరమైన పాలనను అందించి దేశానికే ఆదర్శంగా నిలిచింది గుర్తుచశారు. అంతటి గొప్ప ప్రగతిని సాధించిన తెలంగాణ సమాజం ఇవ్వాలా కష్టాల్లో చిక్కుకోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సందర్భంలో జరుపుకుంటున్న రజతోత్సవ వేడుకలు, కేవలం బీఆర్ఎస్ పార్టీకే పరిమితం కాదని యావత్ తెలంగాణ సమాజానికి అందులో భాగస్వామ్యం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## దేశ ప్రజలకు మరో మారు తీపి కబురు.. రెపో రేట్లు తగ్గించిన ఆర్బిఐ

కూకట్ పల్లి ఏప్రిల్ 9 నీలగిరి వార్త

భారత రిజర్వ్ బ్యాంకు బుధవారం దేశ ప్రజలకు మరోమారు తీపి కబురు చెప్పింది. ఇప్పటికే గత త్రైమాసిక సమీక్షలో భాగంగా 3 నెలల క్రితం వడ్డీ రేట్లను తగ్గించిన రిజర్వ్ బ్యాంకు తాజాగా బుధవారం నాటి త్రైమాసిక సమీక్షలోనూ వడ్డీ రేట్లను మరింతగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

రెపో రేటును గతంలో 0.25 శాతం తగ్గించిన సెంట్రల్ బ్యాంకు ఈ సారి కూడా అదే వైఖరిని కొనసాగిం చింది. బుధవారం నాటి సమీక్షలో రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఫలితంగా రెపో రేటు తాజా తగ్గింపు తర్వాత 6 శాతానికి పరిమితమైంది.

రెపో రేటు తగ్గితే సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గుతాయి. ఇదివరకే ఓ మోస్తరు వడ్డీ రేట్లు తగ్గగా తాజా నిర్ణయంతో ఆ వడ్డీ రేట్లు మరింతగా తగ్గనున్నాయి. ప్రత్యేకించి తాజా రెపో రేటు తగ్గింపు కారణంగా గృహ రుణాల వడ్డీ రేట్లు భారీగానే తగ్గే అవకాశాలున్నట్లు సమాచారం.



ఆర్బీఐ తాజా నిర్ణయంతో గృహ రుణాల వడ్డీ రేట్లు 8 శాతం కంటే దిగివస్తాయన్న విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో సాధారణ రుణాల వడ్డీ రేట్లలోనూ తగ్గుదల ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రెండు వరుస త్రైమాసికాల్లో రెండు పర్యాయాలు రెపో రేటును 0.25 మేర తగ్గించిన ఆర్బీఐ వడ్డీ రేట్లు దిగి రావడానికి దోహదం చేసిందని చెప్పాలి. మొన్న టిదాకా రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా శక్తికాంత దాస్ కొనసాగితే ఆయన గవర్నర్ గా ఉన్నంత కాలం రెపో రేటు దగ్గిన దాఖలానే కనిపించలేదు. దాస్ హయాంలో ఎప్పుడు ఆర్బీఐ త్రైమాసిక సమీక్ష జరిగినా వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు లేదన్న వార్తలే వినిపించాయి. అయితే 3 నెలల క్రితం దాస్ స్థానంలో రాజీవ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. వచ్చీ రావడంతోనే తన తొలి త్రైమాసికంలోనే రెపో రేటును 0.25 తగ్గించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిన మల్హోత్రా తన రెండో త్రైమాసిక సమీక్షలోనూ అదే జోరును కొనసాగించారు.

వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా మరింత మేర రుణాలను విడుదల చేస్తూ బ్యాంకులు మరింత మేర ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంది. అదే సమయంలో జనానికి కూడా మరింత మేర రుణాలు అందుబాటులోకి వస్తాయి. వెరసి ఆర్థిక వ్యవస్థ పుంజుకునే అవకాశం ఉంది.

## బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు

హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ఘన స్వాగతం పలికిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు.






దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ బాలికల కళాశాలలో నిర్వహించిన కళాశాల విద్యార్థుల వీడ్కోలు పార్టీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, న్యాక్ %దీ%౦౦గ్రేడ్ సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. దేవరకొండ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులు మంచి విద్యను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహా రావు రెసిడెన్షియల్ పాఠశాల మరియు కలశాలను తీసుకువచ్చారు అని విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతో ఘనమైన కీర్తిని,కళాశాలకు అందించారని మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ కళాశాలగా పేరు నిలబెట్టారని కొనియాడారు. విద్యార్థులు పట్టుదలతో తాము అనుకున్న గమ్యాన్ని చేరుకునేందుకు నిరంతరం పాటు పడాలన్నారు. మంచి నైపుణ్యత కలిగిన అధ్యాపక బృందం కళాశాలలో ఉన్నారని,మంచి ప్రశాంతమైన వాతావరణంతో కళాశాల ప్రాంగణం ఉందని తెలిపారు. అనంతరం న్యాక్ %దీ%౦౦ గ్రేడ్ సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ బలరాం నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మైనంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, మాజీ కాలేజీ ప్రిన్సిపాల్ హన్మంతు,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్,ప్రిన్సిపాల్ ,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలి.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది

దేవరకొండ నీలగిరి వార్త

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఏఐసీసీ పీసీసీ ఆదేశాల మేరకు బుధవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం (వ్యవసాయ మార్కెట్ యార్డు)నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాహక సమావేశం పాదయాత్రలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఏఐసిసికమిటీ సభ్యులు సంజీవ్ ముదిరాజ్ తో కలిసి



అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేరడీ గురుస్వామి చేతుల మీదుగా స్వర శ్రీ డాక్టర్ కొండలరావు కి సత్కారం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

: చిక్కడపల్లి త్యాగరాజ గాన సభ మెయిన్ హాల్లో సోమవారం అవని యాడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమాజ కోసం ఎన్నో సేవలు అందించినటువంటి ప్రముఖులను గుర్తించి వారికి సేవ రత్న అవార్డు పురస్కారం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సినీ సంగీత విభాగరి కార్యక్రమంలో హిందీ తెలుగు సినీ గీతాలు సింగర్ ఆలపించారు ముఖ్య అతిథులుగా పేరడీ గురువు గురుస్వామి ఇంటర్నేషనల్ కళాకారులు సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞ శర్మ మాజీ ఇరిగేషన్ మినిస్టర్ సముద్రాల వేణు గోపాల చారి పాల్గొన్నారు రివర్స్ గేర్ గురు స్వామి పాడిన నీలి నీలి ఆకాశం పాట రెండు వైపుల నుంచి పాడిశ్రోతలను ఉర్రూతలూగించారు శ్రీరామనవమిని పురస్కరించుకున్న సందర్భంగా కొండల్ రావు రామయ్య తండ్రి ఓ రామయ్య తండ్రి అనే పాట అందరిని ఆకట్టుకుంది కొండల్ రావు మాట్లాడుతూ ఈ ఈ సమస్త తరపున నాకు దక్కిన గౌరవానికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు.

# కొమరగౌని శంకర్ గౌడ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన పి ఏ సి. చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమరగౌని శంకర్ గౌడ్ మృతి చెందిన విషయం తెలియగానే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజా గూడలో వారి నివాసానికి వెళ్లి శంకర్ గౌడ్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరామర్శించారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శంకర్ గౌడ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . శంకర్ గౌడ్ మృతి చెందడం చాలా బాధకరమైన విషయం అని, ఆయన మరణం తీరని లోటు అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నాను అని ,వారికి సద్గతి ప్రాప్తించాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనసారా ఆ భగవంతున్ని ప్రార్థిస్తూన్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, మంత్రిప్రగడ సత్యనారాయణ , వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు: ట్రెజరర్‌గా సంగేపు వేణు ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక





భిక్కనూర్ (రాజంపేట)ఏప్రిల్ 09 (నీలగిరి వార్త)

కామారెడ్డి జిల్లా కోర్టులో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ట్రెజరర్ పదవికి రాజంపేట మండల కేంద్రానికి చెందిన న్యాయవాది సంగేపు వేణు ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన అసోసియేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సంఘ గౌరవాన్ని మరింత పెంచేందుకు నిస్వార్థంగా పని చేస్తానని వేణు ప్రసాద్ హామీ ఇచ్చారు. "నా వద్దకు సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అంకితభావంతో వ్యవహరిస్తాను," అని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో వేణు ప్రసాద్‌కు మద్దతుగా నిలిచిన న్యాయవాదుల సంఘం సభ్యులు, నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ విజయం సంఘ సభ్యుల ఐక్యతకు, వేణు ప్రసాద్‌పై వారి విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది.

# అభివృద్ధికి మేం వ్యతిరేకం కాదు.. చెరువు సరిహద్దు నుంచి పైప్ లైన్ వేసుకోండి

## గుడి చెరువు పరిధిలోని భూ యజమానుల ఆవేదన



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయ సుందరికరణ పనులలో భాగంగా గుడి చెరువుల్లోకి మురుగునీరు వెళ్లకుండా చేపట్టిన పైప్ లైన్ నిర్మాణంతో తమ విలువైన నివాస గృహల భూముల సముదాయాలను కోల్పోతున్నామని భూ యజమానులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. తామరందరికీ పట్టా బుక్కులు ఉన్నాయని పట్టా భూముల నుంచి పైప్ లైన్ వెళ్లకుండా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రస్తుతమున్నటువంటి గుడి చెరువు సరిహద్దు నుంచి పైప్ లైన్ తీసుకువెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. అయితే ప్రభుత్వం తీసుకువచ్చిన ఎఫ్టిఎల్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ విప్ స్పందించి గుడి చెరువు పక్కన ఉన్నటువంటి భూ యజమానులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు.

# బిందేశ్వర్ ప్రసాద్ మండల్ ..

## మండల్ కమిషన్ చైర్మన్ బీసీల ఆరాధ్య దైవం జ్ఞాపకార్థం అవార్డుల ఫంక్షన్‌కు బీసీ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను ఆహ్వానించిన బేరి రామచంద్ర యాదవ్ బృందం



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో బిందేశ్వర్ ప్రసాద్ మండల్ బీసీల ఆరాధ్య దైవం జ్ఞాపకార్థం మండల్ అవార్డుల ఫంక్షన్ తేదీ 13 ఏప్రిల్ 2025 ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. అవార్డుల ఫంక్షన్ సమావేశానికి ప్రముఖ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులను పెద్దలను ఆహ్వానించడం జరిగింది ఇందులో భాగంగా హైదరాబాద్ నుండి ఎంపీగా పోటీ చేసిన హైందవి డిగ్రీ పీజీ కాలేజ్ విద్యాసంస్థల అధినేత గడ్డం గంగాధర్ ట్రస్ట్ చైర్మన్ ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. శ్రీనివాస్ యాదవ్ కూడా గౌరవప్రదంతో తప్పకుండా అవార్డు ఫంక్షన్కు మిత్రులు నా కార్యకర్తలతో సహా వచ్చి అవార్డు ఫంక్షన్ విజయవంతం చేస్తానని బేరి రామచంద్ర యాదవ్ తో చెప్పడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ ఆహ్వానిస్తూ మీరు తప్పక రావాలని మీ అభిమానులు కార్యకర్తలు అందరిని తీసుకొని వచ్చి అవార్డుల ఫంక్షన్ ని విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది. హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజధాని తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదట మండల కమిషన్ జ్ఞాపకార్థం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ పేరుతో అవార్డులు ఫంక్షన్ చేయడం విశేషం అందుకుగాను 33 జిల్లాల నుండి ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా చుట్టుపక్కల జిల్లాల వాళ్ళు హాజరై జయప్రదం చేయాలని కోరడం జరిగింది. సేవా భావంతో బహుజనుల రాజ్యాధికారం కోసం పాటుపడే వాళ్లకు సేవ చేసి నిస్వార్థంగా జీవనం సాగించే వాళ్లకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ అందరికీ కలుపుకొని రాజ్యాధికారం కోసం ఉద్యమించే వారికి ఈ అవార్డును బహుకరించడం జరుగుతుందని బేరి రామ చందర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు చైర్మన్ బేరి రామ చంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కెసాయన్న ముదిరాజ్ , అందాల కుమార్ యాదవ్ యువజన విభాగం అధ్యక్షులు, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ యూత్ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ యాదవ్ పాల్గొని గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ని గౌరవప్రదంగా ఆహ్వానించడం జరిగింది.

# సీతారామ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



లిరాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ మంత్రి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు బుధవారం కోనరావుపేట మండలంలోని మల్కపేట సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా మల్కాపేట వాస్తవ్యులు శ్రీ చల్మెడ ఆనందరావు కుటుంబ సభ్యులు సమక్షంలో ప్రతిష్టించ బడిన శ్రీ సీతారామచంద్ర హనుమ సమేత రామాలయంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల వేడుకలలో కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ అధ్యక్షురాలు అరుణ రాఘవరెడ్డి ఏనుగు మనోహర్ రెడ్డి దేవయ్య చంద్రయ్య సెస్ డైరెక్టర్ తిరుపతి మలకపేట మాజీ సర్పంచ్ నాయకులు మహేందర్ శ్రీకాంత్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా వేములవాడ కోర్ట్ న్యాయవాదులు ఎన్నికలు

## అధ్యక్ష స్థానానికి చెరి 48 ఓట్లు రావడంతో ఎన్నిక టై అయింది.. ఎన్నికల అధికారితో కొనసాగుతున్న సంప్రదింపులు మళ్లీ ఎన్నికనా?.. ఏం జరుగుతుంది? వేచి చూడాల్సిందే..



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం వేములవాడ బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి గుండా రవి, గుడిసె సదానందం కు చెరి 48 ఓట్లు రావడంతో ఎన్నిక టై అయింది. అధ్యక్ష స్థానానికి సంబంధించి ఎన్నికల అధికారితో చర్చలు కొనసాగుతున్నాయి ఉపాధ్యక్షునిగా కటకం జనార్ధన్ జనరల్ సెక్రెటరీగా గడ్డం సత్యనారాయణ రెడ్డి ట్రెజరర్ గా బొజ్జ మహేందర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా గుజ్జే మనోహర్ లేడీ రిప్రజెంటివ్ గా జక్కుల పద్మ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా కనికరపు శ్రీనివాస్ తమిరి అన్నపూర్ణ కనపర్తి రాజశేఖర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కేశన్న గారి గోపికృష్ణ తెలిపారు. జాయింట్ సెక్రటరీగా నాగుల సంపత్ గౌడ్ లైబ్రరీ సెక్రటరీగా పంపురి శంకరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

# సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



నిజామాబాద్ జిల్లా లో నిజామాబాద్ నగరంలో బుధవారం స్థానిక 8 వ డివిజన్ లలిత నగర్, సాయిరాం నగర్, సాయినగర్ కాలనీలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుటమార్ తో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 ఏళ్ల నిర్లక్ష్యం కారణంగా నగరం సమస్యల వలయంగా మారిందని విమర్శించారు. నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గం పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో సమస్యలను పరిశీలించడం జరుగుతుందని,వాటిని త్వరలో పరిష్కరించేల అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. 8వ డివిజన్ లో ముఖ్యంగా రోడ్లు,డ్రైనేజీ సమస్య కీలకంగా ఉందని వర్షాకాలంలో స్టామ్ వాటర్, డ్రైనేజీ కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండ తగు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం రాకముందే బీటీ రోడ్స్, సీసీ నరోడ్స్,లింక్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని,డ్రైనేజీ కాలువల నిర్మాణం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని కమిషనర్ కి సూచించారు. నగరంలో ఇప్పటికే డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో అమృత్ – 2 కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఎలక్ట్రిక్ స్తంబాలు, వీధి డీ ఉ) లపాల కోరత ఉన్నందున అవసరం ఉన్న చోట వీలైనంత త్వరగా వాటిని ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. డివిజన్ వాసులకు ఆహ్లాదకరమైన పార్క్,ఓపెన్ జీమ్ తో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచించడం జరిగింది. వీధుల్లో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని,చిన్న పిల్లలపై, వృద్ధులపై దాడులు జరుగుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యేకి విన్నవించుకోగా ఎమ్మెల్యే స్పందించి వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ మురళి మోహన్ రెడ్డి,అడిషనల్ మున్సిపల్ కమీషనర్ జయ కుమార్,ఏఈ భూమేష్,బిజెపి నాయకులు మఠం పవన్, నాగరాజు అంబాదాసు,శంకర్,చంద్రశేఖర్,సాగర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం పేద ప్రజలకు వరం..!

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం



నిలగిరి వార్త, జిల్లా ప్రతినిధి సుందర్:-

తెలంగాణ రాష్ట్రం తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రజా ప్రభుత్వం నిర్ణయం పేదలకు వరం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అన్నారు. కైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ పేద ప్రజల ఆహార భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వలపి శెట్టి లక్ష్మీరాజ్యం గుప్త, యువ నాయకులు భాస్కర్ పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# రంగారెడ్డి

# సమిష్టి కృషితో భద్రేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు / ఏప్రిల్ 9:

సమిష్టి కృషితో భద్రేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి చెప్పట్టడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరులో పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవస్థానం యొక్క అన్నపూర్ణ మాత దాసోహ భవనమును ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో ఎన్నడూ లేని విధంగా ఆలయం అభివృద్ధి చెందుతుందన్నారు. దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. దాసోహం ప్రారంభంతో నిత్య అన్నదాన కార్యక్రమం ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. జాతర ఉత్సవాలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్ష పక్వాడ దినోత్సవాల కార్యక్రమం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం విలాసాగర్ నాలుగవ అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ సిడిపివో సౌందర్య ఆదేశాల మేరకు పోషణ పక్ష దినోత్సవాలు కార్యక్రమం విలాసాగర్ 4వ అంగన్వాడి సెంటర్లో 8వ తారీఖు నుండి 22 తారీకు వరకు జరిగే పోషణ పక్వాడి కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్లో పిల్లల బరువులు అలాగే గర్భిణీ స్త్రీల బరువులు కూడా తీయడం జరిగింది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య లక్ష్మి భోజనం గురించి వారికి రక్తహీనత రాకుండా చూసుకోవాలని వారి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ వజ్రమ్మా నిర్వహించారు అంగన్వాడి కేంద్రంలో 0-6 సంవత్సరాల పిల్లలకు వెయ్యి రోజుల వరకు అంగన్వాడి సెంటర్ లో ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని మరియు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు అంగన్వాడి సెంటర్ ద్వారా పోషణ ఆహారం ఇస్తామని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుందని పోషణ మాసంలో భాగంగా ప్రతి ఒక్కరు శ్రద్ధగా పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అంగన్వాడి టీచర్ వజ్రామ్మ ఆయ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్యలో సోషల్ ఆడిట్

## డ్వాక్రా గ్రూపుల రుణ వివరాల పరిశీలన



బిక్కనూరు, ఏప్రిల్ 9 (నీలగిరి వార్త)

బిక్కనూరులోని మహిళా సమైక్య కార్యాలయంలో సోషల్ ఆడిట్ అధికారులు మంగళవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన డ్వాక్రా (ద్వారక) గ్రూపుల రికార్డులను అధికారులు వివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ బ్యాంకుల ద్వారా గ్రూపులు తీసుకున్న రుణాల వివరాలను ఐకెపీ ఎపీఎం శ్రీనివాస్ అధికారులకు అందజేశారు. ఈ ఆడిట్‌లో రుణాల వినియోగం, తిరిగి చెల్లింపు స్థితితో పాటు గ్రూపుల ఆర్థిక లావాదేవీలపై సమగ్ర సమీక్ష జరిగింది. డ్వాక్రా సంఘాలకు ఇప్పటివరకు అందిన రుణాలు, వాటి సద్వినియోగంపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా సంఘాల సభ్యులు, బ్యాంకు ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.



సింగపూర్ హాస్పిటల్‌లో కోలుకుంటున్న పవన్ తనయుడు

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించిన డిపిఓ

**దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఓ వెంకయ్య**

**తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసిన డిపిఓ**

**రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలి**



దేవరకొండ నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆర్థిక బలోపేతాని కోసం 50,000 నుండి ఆపై ఆర్థిక రుణాలను ఇవ్వడం కోసం రాజీవ్ యువ వికాస పథకం ప్రవేశపెట్టిందని నలగొండ డిపిఓ వెంకయ్య అన్నారు. బుధవారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయాన్ని కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం అప్లికేషన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డానియల్ ను వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బతండా వాసి ఇస్లావత్ రవికు డాక్టర్ రేట్





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం స్వగ్రామం దుబ్బతండా నుండి పీహెచ్డీ వరకు మెరిసిన గిరిజన ఆణిముత్యం పేద కుటుంబంలో పుట్టి ఉన్నత లక్ష్యాలతో పట్టుదలతో ఉన్నత చదువులను సాధించిన ఇస్లావత్ రవి

వ్యవసాయ కుటుంబం నుండి పరిశోధన వైపు అడుగులు

తండా నుండి మెరిసిన పేద గిరిజన ముద్దుబిడ్డ

తన బిడ్డ ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం

డాక్టరేట్ రావడంతో గ్రామంలో పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

దేవరకొండ మండలం దుబ్బ తండ గ్రామానికి చెందిన ఇస్లావత్ రవి తండ్రి ఇస్లావత్ సత్రామ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఎం ఉపేందర్ కుమార్ పర్యవేక్షణలో ఆండ్రాయిడ్ అప్లికేషన్లలో మాల్వేర్ గుర్తింపు కోసం ఒక హైబ్రిడ్ ట్యూనింగ్ ఫ్రేమ్‌వర్క్. అనే అంశం పైన పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది

ప్రస్తుతం ఆయన హైదరాబాద్లోని పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు.

## పేదలకు సన్న బియ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం

**కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి**

**పీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాలవేణుధర్ రెడ్డి**





దేవరకొండ నీలగిరి వార్త

పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని, బడుగు బలహీన పేద వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్, పీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండలం ధోనియాలలో సన్నబియ్యం లబ్దిదారుడు , గ్రామ కాంగ్రెస్ నాయకుడు దాసరి యాదగిరి యాదవ్ ఇంట్లో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల నిరుపేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం హంగులు, ఆర్భాటాలతోనే కాలం వెళ్లబోసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా సన్న బియ్యంతో కూడా నాతిథ్యానికి విచ్చేసిన నాయకులకు దాసరి యాదగిరి యాదవ్ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం సన్నబియ్యంతో ఆతిథ్యాన్ని అందించిన దాసరి యాదగిరి యాదవ్, సైదమ్మ దంపతులకు వేణుధర్ రెడ్డి చీరను బహుకరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, అబ్బన బోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచులు గడ్డం శ్రీరాములు రవినాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు మేరెడ్డి సందీప్ రెడ్డి, అమృతారెడ్డి, గుండాల కొండల్, బాతుక రామకృష్ణ, ఇడమోని సైదులు, యాదగిరి, గుండాల శ్రీను, మేకల మహేష్, అందుగుల సీతయ్య, ఎలిమినేటి రాములు, దాసరి అంజి, గుండాల నాగరాజు, బత్తుల శ్రీనయ్య, దాసరి అంజయ్య, గుండాల అంజయ్య, దాసరి క్రిష్ణయ్య, దాసరి నరసింహ్మ, ఎలిమినేటి దావీదు, దాసరి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతన పెంపు ఒప్పంద చర్చల ప్రతిష్టంభనకు తెర అంగీకరించిన మిల్లర్స్ అసోసియేషన్

**చర్చల్లో పాల్గొన్న వివిధ కార్మిక వర్గాల నేతలు కార్మికులు**



నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పార్ బాయిల్డ్ రైస్ మిల్ యజమాన్యానికి, కార్మికులకు (డ్రైవర్స్) మధ్య కొన్ని రోజులుగా వేతన పెంపు ఒప్పంద చర్చల కొరకు ఏర్పడిన ప్రతిష్టంభనను బుధవారం పరిష్కారం అయ్యిందని,రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పంద చర్చలు అనేకమార్లు వాయిదా పడుతూ వస్తున్నా, నవంబర్ నెల నుండి కొత్త వేతన ఒప్పందం జరగవలసి ఉండగా కొన్ని అనివార్య కారణా లవల్ల వాయిదా పడుతూ బుధవారం స్థానిక మిల్లర్స్ అసోసి యేషన్ భవన్‌లో మిల్లర్స్ యజమానులు,కార్మిక ప్రతినిధులు కలసి ఉమ్మడిగా చేసిన సుదీర్ఘ చర్చలు ఒక కొలిక్కి తీసు కురావడం జరిగిందని,2,550 రూపాయలు గత వేతన ముపై పెంచగా,ఇతర అలవెన్స్ లు కూడా, పరిష్కా రమైనాయి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంపటి మధు,స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, కోటేశ్వరరావు, వెంకట నారాయణ, ఓరుగంటి నాగేశ్వరరావు,యూనియన్ ప్రతి నిధులు, ఐ ఎన్ టి యు సి,బి ఆర్ టి యు,సి ఐ టి యు,టి ఎన్ టి యు సి,ప్రతినిధులు బెల్లంకొండ గురవయ్య, శీలం శ్రీను,పచ్చిపాల ఉపేందర్,శీతల రోషపతి,సలిగంటి జానయ్య,చిట్యాల అమర్నాథ్ రెడ్డి,సల్వాది సైదులు,హుస్సేన్ సోమయ్య, పర్వతాలు,గుండెబోయిన వెంకన్న, తిరపయ్య, వెంకన్న,మేకపోతుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలి

**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు జక్కుల నరేందర్ యాదవ్**





నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రం పిపిసి స్థానిక మార్కెట్ యార్డ్ నందు అధ్యక్షుడు జక్కుల నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాహసిల్దార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు జక్కుల నరేందర్ మాట్లాడుతూ రైతులు తమ యొక్క ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం 17 శాతం మించకుండా వడ్లను తూర్పార పట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం వారు ప్రకటించిన మద్దతు ధరను పొందాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరక్టర్లు ఇందిరాల లక్ష్మీ,దేవారం మల్లీశ్వరి,గోసుల శ్రీను,జక్కుల మల్లమ్మ,దుగ్గి బ్రహ్మం, కందుల పద్మ,భూక్య లచ్చిరాం నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య,జక్కుల మల్లయ్య,మాజీ కౌన్సిలర్ జక్కుల శంభయ్య,స్థానిక రైతులు సోదరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక సౌకర్యాలతో శ్రీ సాయిగణేష్ హాస్పిటల్ ప్రారంభం





నీలగిరి వార్త, సూర్యాపేట:-

తల్లి మరియు పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం తమ హాస్పిటల్ నందు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని శ్రీ సాయిగణేష్ హాస్పిటల్ నిర్వాహకులు రవి, రాము, సందీప్ చౌదరిలు అన్నారు. బుధవారం నాడు విద్యానగర్ నందు త్రివేణి కాలేజ్ పక్కన గల భవనం నందు శ్రీ సాయిగణేష్ హాస్పిటల్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు వెంటిలేషన్ సౌకర్యం లభిస్తుందని, అత్యాధునిక సేవలు సాధారణ ధరకు లభిస్తాయని చెప్పారు. అప్పుడే పుట్టిన శిశువుకు సంబంధించిన అన్నిరకాల వైద్య సేవలు, స్త్రీల కు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు తమ ఆసుపత్రి నందు చికిత్స లభిస్తుందని అన్నారు. తమ హాస్పిటల్ నందు ఆదివారం నాడు న్యూరో ఫిజిషియన్, మంగళవారం నాడు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ అందుబాటులో వుంటారని చెప్పారు. తల్లి పిల్లలకు సంబంధించిన వ్యాధుల చికిత్స కోసం హైదరాబాదు, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా తమ హాస్పిటల్ నందు వైద్య సేవలు అందిస్తున్నామని, సూర్యాపేట జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ లు డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ చంద్రలోకె, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రీలత చౌదరి , పిఆర్ వొలు విజయ్, రమేష్, వెంకటేశ్వర్లు, రంజిత్ ,ఇంకా యామా ప్రభాకర్, ముషం హరి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో స్థాపక్తి భోజనం కార్యక్రమం

**భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా**

**నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ**

**హాజరైన రాష్ట్ర వికలాంగుల కో-ఆపరేటివ్**

**కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**





మునగాల: ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు)
నీలగిరివార్త:ఏప్రిల్ 9

మునగాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా మునగాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షుడు కొమ్ము ఈధరావు,ఏర్పాటుచేసిన సన్నబియ్యంతో సహపంతి భోజన కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తిమినేని వీరయ్య పాల్గొన్నారు. భోజన కార్యక్రమం అనంతరం ముత్తిమినేని వీరయ్య మాట్లాడుతూ, భారతదేశంలోని ఎక్కడా లేని విధంగా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాత్రమే పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కోదాడమార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,జిల్లాకిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,మాతంగి బసవయ్య, ఉప్పుల జానకిరెడ్డి, చింత కాయల నాగరాజు,ఎండి రషీద్,శెట్టి గిరి, పనస శంకర్, బెజవాడ గోవర్ధన్, అక్కినపల్లి రవి,గుండు నాగేశ్వరరావు, గట్టు వెంకన్న,పంది జానీ,లంజపల్లి శ్రీను,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలనువెంటనే ఉపసంహరించుకోవాలి

**సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 9

మునగాల:మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ బండపై రూ.50 నీ వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జగన్నాధపురం గ్రామ సెంటర్‌లో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తంచేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్రప్రభుత్వంవంట గ్యాస్ ధరను 50 రూపాయలకు పెంచడం మూలంగా గ్యాస్ ధర 876 నుండి 905 వరకు పెరగడం మూలంగా పేద మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్. డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టారంగా పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసరది వస్తువులు ధరలు పెరిగి పెరి గిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ మోపటం ఎం తవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా గ్యాస్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరను తగ్గించిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాల మోపుతుందని ఆరోపిం చారు. పెంచిన గ్యాస్ ధరను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న. సింగిల్ విండో డైరెక్టర్ వెంపటి వీరబ్రహ్మం.ఐద్వా జిల్లాకమిటీసభ్యురాలు షేక్ ఖాజాబీ. సిపిఎం పార్టీగ్రామశాఖ కార్యదర్శిలు భూతం వెంకన్న. దైద సైదులు, డివైఎఫ్ఐ నాయకులు షేక్ ఖాదర్. డివైఎఫ్ఐ గ్రామఅధ్యక్షుడు దాసరి గురవయ్య.కార్యదర్శి వెంపటి స్టాలిన్. పార్టీ సభ్యులు కోడి వెంకన్న. కోడి లింగరాజు. నబి సాహెబ్.మహిళలు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం 2025 పోషణ్ అభినయ్





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషణ పక్షం సందర్భంగా బుధవారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్స్ కర్వ జెన్సి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గర్భిణీ మొదటి 1000 రోజులు ప్రాముఖ్యత ప్రతి ఇంటికి సరైన పోషక పోషకాహారం తాగునీరు పరిశుభ్రతలపై కమ్యూనిటీలో అవగాహన కల్పించారు గర్భిణీలో పాలిచ్చే తల్లులు కౌమర బాలికలు సౌరక్షలకు సంరక్షకులతో సమావేశం ఏర్పాటు చేయడం అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలకు శ్యామ్ మ్యామ్ పిల్లల పెరుగుదల పర్యవేక్షణ నిర్వహణ ఆరోగ్య పరీక్షల మొదలకు అంశాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ,తాసిల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో డానియల్, మునిసిపల్ కమిషనర్ వై సుదర్శన్, మెడికల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఏ పీ ఓ రామచంద్రయ్య ఏపీఎం జయ ప్రకాష్, ఔర్ ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ హుస్సేన్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఎన్. రాధా, డి .చిట్టమ్మ, ఎం. విజయలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ సఫియా, మెప్మా జయ మంత్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరికీ కోసమే పోషణ పక్షం

**గృహ సందర్శన పోషణ పక్షం ప్రారంభించిన సిడిపిఓ వెంకటలక్ష్మి**









నీలగిరి వార్త, హుజూర్ నగర్

గర్భిణీ స్త్రీలు,బాలింతలు, మహిళలందరి కోసమే పోషణ పక్షం నిర్వహిస్తున్నట్లు సి డి పి ఓ వెంకటలక్ష్మి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని లోని 19,20 వార్డులలో గృహసందర్శనలో భాగంగా గృహాలను సం దర్శించి పోషకాహార విలువలను ఎలా పొందవచ్చునో వివరించి అంగన్వాడీ కేంద్రం 8 లో పోషక పక్షం నిర్వహించారు.

ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉన్న ఆకుకూరలు, గింజలు,పండ్లతో పోషకాహారం ఎలా పొందవచ్చో వివరించారు.ఆహారంలో పోషక విలువలు ఉన్నట్లయితే అనారోగ్యం దరిచేరదని అన్నారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడి కేంద్రంల ద్వారా అందిస్తున్న ఆహారాన్ని, విద్యను,వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సోమమ్మ,టీచర్లు షహజాదీ బేగం,సరళ కుమారి,రాజేష్,హెల్త్ సూపర్వైజర్ పద్మ, ఏ ఎన్ ఎం లలిత,ఆశాలు సుశీల,జ్యోతి, గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తులను ఆకస్మికంగా తనిఖీచేసిన మండలప్రత్యేకఅధికారి డిప్యూటీ సీఈఓ శిరీష




మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 9

మునగాల: మండలకేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువవికాసం లోను అప్లై చేసుకున్న దరఖాస్తారుల వివరాలను అడిగితెలుసుకుంటున్న మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష, ఆకస్మికంగా హెల్ప్ డెస్క్ వద్దకు వచ్చి తనిఖీ చేసి కార్యాలయ సిబ్బందికి తగు సూచనలు సలహాలుఇచ్చి దరఖాస్తుచేసుకునే ప్రతివ్యక్తి యొక్క దరఖాస్తు వివరాలను పూర్తిగా పరిశీలించి సరిచేసి జతపరచవలసిన కాపీలు ఉన్నాయా,లేవని,చూసి అప్లై చేసుకున్న లబ్ధిదారులకు తెలియజేయాలని,కార్యాలయ సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు వీరి వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె రమేష్ దీన్ దయాల్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, టైపిస్ట్ సుల్తానా, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు





**బిక్కనూర్ (రాజంపేట) ఏప్రిల్ 09 (నీలగిరి వార్త)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి రెండవ కుమారుడు కొణిదెల మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లో జరిగిన ఒక అగ్ని ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా, మార్క్ శంకర్ త్వరగా కోలు కోవాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరు కుంటూ, రాజంపేట మండల కేంద్రానికి చెందిన చిరంజీవి స్వచ్ఛంద సేవ సమితి అధ్యక్షులు బద్రి స్వామి, ఆయన భార్య శ్రావణి, కుమార్తె గగన దీపికతో పాటు కుటుంబ సభ్యులు సమేతంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్రి స్వామి మాట్లాడుతూ, మార్క్ శంకర్ ఆరోగ్యం కోసం మేము ఈ ప్రత్యేక పూజలు నిర్వహించాము. ఆయన త్వరగా కోలుకొని తన కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాము, అని తెలిపారు. సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మార్క్ శంకర్ స్థితి క్రమంగా మెరుగుపడుతోందని పవన్ కళ్యాణ్ బృందం నుంచి వచ్చిన సమాచారాన్ని ఆయన ప్రస్తావించారు. పవన్ కళ్యాణ్ తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించేందుకు సింగపూర్‌కు బయలుదేరినట్లు తెలుస్తోంది. ఈ ఘటన గురించి తెలిసిన ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు రాష్ట్రవ్యాప్తంగా మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆదరణ పొందడంతో, ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది.

# ఆడపిల్ల జననం - ముదిగొండలో హర్షం, సత్కారాల సందడి

**ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 9:**



ఆడబిడ్డ జననాన్ని ఆనందంగా జరుపుకునే సం దర్బంగా, "మా ఇంటి మణిదీపం" కార్యక్రమాన్ని ముదిగొండ మండలం గ్రానైట్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఇరుకు భవాని – శ్రీకాంత్ దంపతులకు మార్చి 14న జన్మించిన రెండవ ఆడబిడ్డను పురస్కరించుకుని కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు. పూలు, పండ్లు ఇచ్చి చిన్నారికి ఆశీర్వచనాలు పలి కారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, డాక్టర్ అరుణ దేవి, ఏసీడిపిఓ శారదా శాంతి తదితరులు హాజరయ్యారు. ఆడపిల్లల సంక్షేమా నికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారు వివ రించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, "ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది" అన్నారు. తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ, "సమాజంలోని అన్ని రంగాల్లో మహిళలు పురుషులకు దీటుగా రాణిస్తున్నారు" అన్నారు. ఇంటిని అందంగా అలంకరించిన అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు "ఆడపిల్ల పుట్టనిద్దాం – పెరగనిద్దాం" అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు కలెక్టర్ ఆలోచనను అభినందిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# పెద్దమండవలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి శుభారంభం



**ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 9:**

ముదిగొండ మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మధిర డివిజన్ వ్యవసాయ అభివృద్ధి అధికారి విజయచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ రైతుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను మధ్యవర్తుల ద్వారా అమ్మకుండా, నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తేనే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. వడ్లలో చెత్తా, తాలులు లేకుండా శుభ్రంగా తూర్పాలు పట్టాలని, వడ్ల తేమ శాతం పదిహేడుకు వచ్చేంతవరకు బాగా ఎండ పెట్టాలని సూచించారు. అలా చేస్తే ఎలాంటి తగ్గింపు లేకుండా ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వేణు యాదవ్, సహాయక అధికారి నాగుల్ మీరా, ఐకేపీ సిబ్బంది, గ్రామ రైతులు కోడె నాగేశ్వరరావు, నరసింహారావు, వేణు, పూర్ణయ, వెంగళరావు, శ్రీను, సత్యంరెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం -ప్రాణదానంతో సమానం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 9:**

ఆపదలో ఉన్న వారికి రక్త దానం చేయడం ప్రాణదానం చేసి నట్లేనని ఎస్ ఆర్ బి జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు. బుధవారంనాడుకళాశాల ఐ.క్యూ.ఏ.సి–జువాలజీ,ఎన్.ఎస్.ఎస్,ఎన్.సీ.సి.,ఖమ్మం లయన్స్ క్లబ్, ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు రక్త దానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకన్నా రక్త దానం ఉన్నతమైనదని అభిప్రాయపడ్డారు. వివిధవిభాగాల విద్యార్థులు 70మంది స్వ చ్ఛందంగా రక్త దానం చేసినందుకు అభినందనలు తెలిపారు. లయన్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బుల్లి కొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సేవా రంగంలో ముందు ఉండాలన్నారు ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి, లయన్స్ క్లబ్ కార్యదర్శి గల్లా శ్రీరామ్, లైన్స్ క్లబ్ సభ్యులు డిసిపి రావు కృష్ణమూర్తి ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ –జువాలజి విభాగాధిపతి డా.ఎం.సునంద,ఎన్.ఎస్.ఎస్.జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్



డా.ఎన్.శ్రీనివాసరావు, కళాశాల పీ.ఓలు,డా.ఎం.పిచ్చయ్య, డా.ఎం.కార్తీక్,డా.సుజిత్ రెడ్డి,ఎన్.సి.సి ఆఫీసర్ డా.ఓంకార్,ఆసుపత్రి రక్త నిధి ఇంఛార్జ్ డా.ఎల్.సందీప్ కుమార్, జువాలజీ అధ్యాపకులు డా.శ్రీనివాస్ శరీన్,డా.కవిత , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఐజేయు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా ఐ జె యు వరంగల్ జిల్లా కమిటీ ఎన్నికలు వరంగల్ జిల్లా జర్నలిస్ట్ పరపతి సంఘం కార్యాలయంలో బుధవారం%ఆ% జరిగాయి. ఈ సందర్బంగా అధ్యక్షులుగా వర్ధన్నపేట నియోజకవర్గంకు చెందిన శ్రీరామ్ రామ్ చందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా, జన్ను స్వామి, కుర్న వెంకటేశ్వర్లు ( వెంకన్న) మహాదేవుని జగదీశ్, ప్రధాన కార్యదర్శి గా మట్టా దుర్గా ప్రసాద్, కోశాధికారిగా కొడాటి గోపాలకృష్ణ, జాయింట్ సెక్రటరీగాబొమ్మగాని సతీష్, చింతనూరి రాజు తోపాటు పదమూడు మంది, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీ ఒక్కరికీ ఇద్దరు భరిలో నిలబడగా ఓటింగ్ కు వెళ్లడంతో హెూరా హెూరై ఎన్నికలు జరిగాయి. 269సభ్యులకు 153 ఓట్లు పోలవ్వగా ఆరు రౌండ్లు కౌంటింగ్ పూర్తి అయ్యేసరికి మట్ట దుర్గ ప్రసాద్ 118 ఓట్లతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో



రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,, ప్రధాన కార్యదర్శి రాం నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మధు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సదయ్య ఎన్నికల ఆఫీకారులు రంగనాథ్, నితీష్, పూర్ణ, వి సుధాకర్,సీనియర్ నాయకులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్ తో పాటు హన్మకొండ జిల్లా కార్యవర్గం వరంగల్ ఐ జె యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్‌లో పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**జిల్లా జనరల్ సెక్రెటరీ జివిరామిరెడ్డి**



**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో జిల్లా పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఏప్రిల్ నెలలో 18, 19 తారీకులలో రామంతపూర్ లో క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు, మే నెలలో మేడ్చల్ లో ఎక్విప్పడ్ పోటీలకు, మన జిల్లా నుండి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను ఎంపిక చేయుటకు గాను, ఈరోజు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్ వారి



ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ ఈ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని తెలిపారు. భద్రాచలంలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటుచేసిన సిటీ స్టైల్ జిమ్ సెంటర్ ను అందరూ ఉపయోగించుకోవాలని పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి మల్లేష్, లకావత్ వెంకటేశ్వర్లు, భీమవరపు వెంకటరెడ్డి , గాదె మాధవరెడ్డి, కురునాల వెంకటేశ్వర్లు, రంగారావు మరియు క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కీలక సమావేశం

**ముదిగొండ నీలగిరి వార్త ఏప్రిల్ 9.**

ముదిగొండ మండల మొదటి జోన్ పరిధిలోని మేడేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం మేడేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, మండల మొదటి జోన్ ఇంచార్జులు పసుపులేటి దేవేంద్రం, భూక్యా ధర్మ నాయక్, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు, పంచాయతీ మాజీ సర్పంచ్ సామినేని రమేష్, మండల ప్రజా పరిషత్ మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి, జూలకంటి సంజీవరెడ్డి, గుణగంటి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పంచాయతీ, ఎంపీటీసీ, సొసైటీ చైర్మన్ స్థాయిలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు గ్రామస్థాయి కార్యకర్తలకు స్పష్టమైన దిశా నిర్దేశం ఇచ్చారు. సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మేడేపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిగా కట్టెపుల్లని నిలబెట్టి గెలిపిస్తానని, బి ఆర్ ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తానని స్పష్టంగా ప్రకటించారు. మాజీ సర్పంచ్ సామినేని రమేష్ ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ అభ్యర్థిదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని గ్రామంలో తిరిగి



నెలకొల్పుతానని శపథం చేశారు. జూలకంటి సంజీవరెడ్డి కాంగ్రెస్ అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, నాయకులంతా కలసి పని చేస్తే విజయం సాధ్యం అని పేర్కొన్నారు. బోడ్డు నాగరాజు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని అభిప్రాయపడ్డారు. ఓర్సు నాగేశ్వరరావు ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలు నిజమైన లబ్ధిదారులకే వర్తింపజేయాలని సూచించారు. బొంత నాగరాజు కూడా సంక్షేమ పథకాల అమలులో నిజమైన లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇస్తూ కలసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో సుదీర్ఘ వ్యూహాన్ని రూపొందించి, రాబోయే ఎన్నికల్లో విజయదిశగా అడుగులు వేస్తున్నట్టు స్పష్టమైంది.

# రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ వేతనాల పెంపుకు మిల్లర్స్ అసోసియేషన్ అంగీకారం

**జాయింట్ చర్చలు సఫలం**

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి**

**నీలగిరి వార్త, హుజూర్ నగర్**

రైస్ మిల్లు డ్రైవర్ల వేతనాలు పెరిగాయి. ప్రతి కార్మికుడికి ఉన్న వేతనంపై నెలకి 2,550 రూపాయలు పెంచటానికి మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ చర్చల్లో అంగీకరించడం జరిగిందని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రైస్ మిల్లర్ అసోసియేషన్ భవన్ లో బుధవారం జరిగిన కార్మిక సంఘాల ప్రతినిధులు, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల జాయింట్ చర్చలు సఫలం అయ్యాయని శీతల రోషపతి తెలిపారు. పెరిగిన వేతనాలు నవంబర్ నెల 2024 నుండి అమలు అవుతాయని,మిగతా అలవెన్స్‌లు పెంచుటకు అంగీకరించారని అన్నారు. వేతన పెంపు కార్మిక వర్గంలో నూతన ఉత్సాహాన్ని నింపిందని,ఈ విజయం కార్మికుల ఐక్య పోరాట ఫలితమేనని, కార్మిక వర్గానికి రోషపతి అభినందనలు తెలియజేశారు. రానున్న



రోజుల్లో కార్మిక హక్కుల పరిరక్షణకై మరెన్నో పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని అన్నారు. మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు,ప్రతినిధులకు,కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు శీతపతి.

ఈ చర్చల్లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ వెంపటి మధు,మిల్లర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు,ఓరుగంటి నాగేశ్వరావు, ఈగ కోటేశ్వరరావు,మట్టపల్లి వెంకట నారాయణ,రైస్ మిల్లర్స్ డ్రైవర్ల ప్రతినిధి నుండి శీతల రోషపతి టి ఎన్ టి సి రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి గుండెవేని వెంకన్న యాదవ్, కంకణాల రామయ్య, శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమాలు



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

8 ఏప్రిల్ 2025 నుంచి 22 ఏప్రిల్ 2025 వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాల సందర్భంగా ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 32,40 డివిజన్ ఆర్ఆర్ తోట టు రజక వాడ బీరన్న కుంట అంగన్వాడీ కేంద్రంల సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి ఆకస్మిక తనిఖీలు చేసి ఈ సందర్భంగా తల్లులకు మొదటి వెయ్యి రోజుల ప్రాధాన్యత అంటే గర్భధారణ సమయం నుండి బిడ్డ వయసు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తీసుకోవాల్సిన ఆహార నియమ నియమాలు మరియు వ్యాధినిరోధక టీకాల గురించి వివరించడం జరిగింది రెండు సంవత్సరాల లోపు పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గమనించి బాలింతల గృహ సందర్శనలు చేసి వారికి ఆరు నెలలు కేవలం తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అక్షరాభ్యాసము, అన్నప్రాసన పోషణ పక్షం ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత రాధా ఆయాలు శిరీష, యాకోబి, పర్యవేక్షణ కమిటీ సభ్యులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్‌ను అందజేసిన సిపి



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందిన గత సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీన మరణించిన హెడ్ కానిస్టేబుల్ సదానందం కుటుంబానికి పోలీస్ భద్రత మంజూరు 7లక్షల89వేల920 రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఝా చేతుల మీదుగా చెక్కును మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడికి అందజేశారు. ప్రస్తుత మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం ఎ. ఓ రామకృష్ణ, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

# చిరుమర్రిలో పోషణ పక్వాడ తల్లిపాలపై అవగాహన





**ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 9:**

ఖమ్మం రూరల్ ప్రాజెక్టు పరిధిలో చిరుమర్రి సెక్టార్‌లోని సువర్ణపురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. ప్రసవానంతరం తల్లిపాలను వీలైనంత త్వరగా ఇవ్వాలి, మొదటి ఆరు నెలలు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అనుబంధ ఆహారాలు ఎలా ఇవ్వాలి, వ్యాధి నిరోధక టీకాలు ఎప్పుడివ్వాలి వంటి విషయాల్లో తగు సూచనలు చేశారు. మొదటి 1000 రోజులు చిన్నారుల ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, ఆ సమయంలో తగిన పోషకాహారం అవసరమని వివరించారు. తల్లిపాల ప్రాముఖ్యత, పిల్లల ఎదుగుదలలో పోషకాహార పాత్రపై కుటుంబాలందరికీ అవగాహన కలిగించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరుమర్రి సెక్టార్ సూపర్వైజర్ గోపమ్మ, అంగన్వాడీ టీచర్లు టీ. కుమారి, ఆర్. పద్మ, గర్భిణీలు, బాలింతలు, రెండు సంవత్సరాల్లోపు పిల్లల తల్లులు పాల్గొన్నారు.